గౌరవనీయ న్యాయమూర్తి కె. సురేందర్

క్రిమినల్ అప్పీల్ నెం.1063/2010

తీర్పు :

1. సామూహిక అత్యాచారానికి సంబంధించి ఐపిసి సెక్షన్ 376 (2) (జి) క్రింద అప్పీలుదారులను దోషిగా నిర్ధారించారు.

2. ప్రాసిక్యూషన్ కేసు ఏమనగా 28.01.2008 న బాధితురాలు/పి. డబ్ల్యు.1 ను అప్పీలుదారులిద్దరూ అత్యాచారం చేశారు. పి.డబ్ల్యు.1 ప్రకారం, ఆమె సంగారెడ్డి పట్టణంలో షరీఫ్ అనే వ్యక్తి కోసం నిలబడి ఎదురుచూస్తూ ఉండగా, ఈ అప్పీలుదారులు ఆమె గురించి ఆరా తీశారు. పి.డబ్ల్యూ.1 షరీఫ్ కోసం వేచి ఉనప్పుడు అప్పీలుదారులు ఆమెను షరీఫ్ ఇంటికి తీసుకెళ్తామని చెప్పి ఆటోలో తీసుకెళ్లారని ఆమె పేర్కొంది. పి.డబ్ల్యూ.1 ను కంది గ్రామానికి తీసుకెళ్లి బీర్ తాగమని బలవంతం చేశారు. కొన్ని నిమిషాల తరువాత, రెండవ అప్పీలుదారు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తరువాత మొదటి అప్పీలుదారు కూడా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి జాతీయ రహదారి 9 సమీపంలోని పొదలలో ఈ ఘటన జరిగింది. అభ్యర్థనను, ప్రతిఘటనను/నిరోధాన్ని పట్టించుకోకుండా అప్పీలుదారులిద్దరూ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. తరువాత, అప్పీలుదారులు ఆమెను సంగారెడ్డిలోని M.L.A ఇంటికి ఆటోలో తీసుకెళ్లి, తరువాత ఆమెను విడిచిపెట్టారు. ఆ తర్వాత ఆమె షరీఫ్ తండ్రిని కలుసుకుని తన తల్లి సంగారెడ్డిలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో ఉందని తెలుసుకున్నది. పి.డబ్ల్యూ.1 పోలీస్ స్టేషన్ కు వెళ్లి అప్పీలుదారులు చేసిన అత్యాచారం గురించి వివరించింది. సంఘటన వివరాలను తెలియజేస్తూ Ex.P1/ఫిర్యాదు నమోదు చేయబడింది. ఏ1 MLA డ్రైవర్ అని తనకు తెలుసునని, అతన్ని ఇంతకు ముందే చూశానని మరియు తనపై అత్యాచారం చేసిన ఇతర వ్యక్తిని కూడా గుర్తించగలనని తెలియజేస్తు ఆమె సంఘటనను ఈ ఫిర్యాదులో వివరించింది.

3. దర్యాప్తు చేసిన తరువాత, బాధితురాలు/పి.డబ్ల్యు.1 ను వైద్య పరీక్షల కోసం పంపారు. డాక్టర్ అనగా పి.డబ్ల్యూ.13 బాధితురాలు/ పి.డబ్ల్యూ.1 ని పరీక్షించి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారని తెలియజేశారు. ఆమె శరీరంపై ఈ క్రింది గాయాలను పి.డబ్ల్యూ.13 కనుగొన్నారు.

"1. కుడి చేతి పై రేఖాకారంలో సుమారు 24 గంటల వ్యవధితో అనేక రాపిడులు ఉన్నాయి.

2. ఎడమ చేతి పై సుమారు 24 గంటల వ్యవధితో అనేక రాపిడులు ఉన్నాయి.

3. ఎడమ మోకాలిపై రేఖాకారంలో సుమారు 24 గంటల వ్యవధితో 3 సెంటీమీటర్ల పరిమాణం లో ఒక రాపిడి ఉంది.

4. ఎడమ కాలు పై రేఖాకారంలో సుమారు 24 గంటల వ్యవధితో 6 సెంటీమీటర్ల పరిమాణం లో ఒక రాపిడి ఉంది.

4. విచారణను ముగించిన తరువాత, పోలీసులు అప్పీలుదారులపై సామూహిక అత్యాచారం నేరానికి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.

5. సంగారెడ్డి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, P.Ws.1 నుండి 13 లను విచారించి, Exs.P1 ను P23 లను గుర్తించి, అప్పీలుదారులను దోషిగా నిర్ధారించి, వారికి పదేళ్ల కఠిన జైలుశిక్ష, జరిమానా విధిస్తూ S.C.No.430 /2008 లో తేదీ 11.05.2010 నాటి తీర్పు జారీ చేశారు.

6. పి.డబ్ల్యు.1 చెప్పిన మొత్తం వాదన నమ్మశక్యం కాదని అప్పీలుదారుల తరఫు న్యాయవాది సమర్పించారు. ఆమె ప్రకారం, ఆమెను ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లారు. అయితే, ఆ ఎంఎల్ఏను విచారించలేదు. డాక్టర్/పి.డబ్ల్యు.13 యొక్క తుది అభిప్రాయ సాక్ష్యము ప్రకారం కూడా, ఇటీవల లైంగిక సంపర్కానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులలో, అప్పీలుదారులు ఆమెను పదేపదే అత్యాచారం చేశారనే పి.డబ్ల్యు.1 యొక్క వాదనను నమ్మలేము. ఇంకా, 24.01.2008 న సేకరించిన నమూనాలో వీర్యం లేదా స్పెర్మటోజోవా కనుగొనబడలేదు. వైద్య సాక్ష్యము మౌఖిక సాక్ష్యానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్న ఈ పరిస్థితులలో పి.డబ్ల్యూ.1 ఇచ్చిన వాదనను నమ్మలేము.

7. పోలీస్ స్టేషన్ లో తన తల్లి తనను కొట్టడం వల్ల పి.డబ్ల్యు.1 కు గాయాలు అయ్యాయని న్యాయవాది తెలిపారు. పి.డబ్ల్యూ.1 పారిపోయినట్లు ఫిర్యాదు చేయడానికి పి.డబ్ల్యూ.1 తల్లి పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు రికార్డులో ఉంది. పోలీస్ స్టేషన్ లో పి.డబ్ల్యూ.1 ను కనుగొన్న తరువాత, పి.డబ్ల్యూ.1 తల్లి ఆమెపై దాడి చేసిన కారణంగా గాయాలు తగిలాయి. బాధితురాలి ప్రైవేట్ భాగాలపై ఎటువంటి గాయం లేనప్పుడు, ఆమె సామూహిక అత్యాచారానికి గురైనట్లు

పేర్కొన్నప్పటికీ, వైద్య సాక్ష్యము నేపధ్యంలో ఈ కథనాన్ని నమ్మలేము. తదనుగుణంగా, ఆ నేరారోపణను పక్కన పెట్టమని అభ్యర్థించారు.

8. మరోవైపు, పి.డబ్ల్యు.1 యొక్క సాక్ష్యము స్థిరంగా ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్పించారు. ఈ అప్పీలుదారులపై తప్పుడు ఫిర్యాదు చేయడానికి ఎటువంటి కారణం లేదు. విచారణ సమయంలో వచ్చిన కొన్ని చిన్న చిన్న వ్యత్యాసాల కారణంగా పి.డబ్ల్యు.1 చెప్పిన కథనాన్ని నమ్మకుండ ఉండలేము. ఆమె చేతులు మరియు కాళ్ళకు గాయాలు అయ్యాయని వైద్య సాక్ష్యము కూడా సూచిస్తుంది, ఇది ఆమె జాతీయ రహదారి రోడ్ నం.9 పక్కన పొదలలో అత్యాచారానికి గురైనప్పుడు ప్రతిఘటించినట్లు తెలిపే ఆమె కథనానికి మద్దతిస్తుంది. అప్పీల్లో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి ఆధారాలు లేవు.

9. ఇటీవలి లైంగిక సంపర్కానికి సంబంధించి ఎటువంటి సాక్ష్యము లేదని డాక్టర్ పేర్కొనడం వల్ల మాత్రమే పి.డబ్ల్యు.1 యొక్క కథనాన్ని పక్కన పెట్టలేము. శాస్త్రీయ పద్ధతి ద్వారా ఇటీవల లైంగిక సంపర్కం జరగలేదని ఆమె ఎందుకు అభిప్రాయాన్ని ఏర్పరచుకుందో డాక్టర్ వివరించి ఉండాలి. ఆమె అభిప్రాయం ప్రకారం 'ఇటీవల' అనే పదం యొక్క కాల వ్యవధి ఎంత అనేది వివరించబడలేదు. ఘటన జరిగిన 36 గంటల తర్వాత బాధితురాలిని పరీక్షించారు. బాధితురాలి చేతులు, కాళ్ళపై గాయాలయ్యాయి. కఠినమైన ఉపరితలం, పొదలు మొదలైన వాటితో పాటు కఠినమైన ఉపరితలాలపై గోకడం లేదా రుద్దడం వల్ల ఒక వస్తువు యొక్క జారుతున్న కదలిక వల్ల రాపిడి ఏర్పడుతుంది. జరిగిన గాయాల స్వభావం అత్యాచారం ఎలా జరిగిందనే ఆమె కథనానికి అనుగుణంగా ఉంది.

10. ఆమె ధరించిన దుస్తులు/ఎంఓ1 ను ఎఫ్ఎస్ఎల్ పరీక్షకు పంపారు. వీర్యం మరియు శుక్రకణాలు కనుగొనబడ్డాయి. Ex.P15 అనేది ఫోరెని రిపోర్ట్ మరియు ఐటెమ్ నంబర్ 1 అనేది ఎంఓ1, ఇది నారింజ రంగు కుర్తా. మొదటి అప్పీలుదారుడు ఎమ్మెల్యే డ్రైవర్ అని తనకు తెలుసునని, తనపై అత్యాచారం చేసిన మరో వ్యక్తిని కూడా గుర్తించిందని ఫిర్యాదులో ప్రత్యేకంగా పేర్కొన్నారు. సమయానికి సంబంధించి చిన్న వ్యత్యాసాలు లేదా గుర్తింపును విశ్వసించలేము, నేరారోపణను పక్కన పెట్టడానికి ఆధారం కాదు. ఈ సంఘటన రాత్రంతా జరిగింది మరియు దాడి చేసినవారిని గుర్తించలేకపోవడం అనే విషయము తలెత్తదు. ధరించిన దుస్తులపై వీర్యం మరియు శుక్రకణాలు కనుగొనబడ్డాయని వైద్య సాక్ష్యము ధృవీకరిస్తున్నది. పిడబ్ల్యు1 యొక్క సాక్ష్యము నమ్మదగినది మరియు సంఘటనలు కూడా వివరించబడ్డాయి. బాధితురాలి చేతులు, కాళ్ళపై కనిపించిన

గాయాలు ఆమె తల్లి పోలీస్ స్టేషన్లో ఆమెను కొట్టడం వల్లనే అయి ఉండవచ్చనే వాదన నమ్మశక్యంగా లేదు. ఐపిసి సెక్షన్ 376 (2) (జి) క్రింద అప్పీలుదారులను దోషులుగా నిర్ధారిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి నమోదు చేయడంలో నాకు ఎటువంటి లోపము కనిపించడం లేదు.

10. ఐపీసీ సెక్షన్ 376 సవరణకు ముందు 2008లో ఈ ఘటన జరిగింది. సెక్షన్ 376 (2) (జి) క్రింద సూచించిన శిక్ష అనేది పది సంవత్సరాలకు తక్కువ కాకుండా కఠినమైన జైలు శిక్ష మరియు ఇది జీవిత ఖైదు శిక్షగా కూడా పొడిగించవచ్చు మరియు తగిన కారణాల వల్ల, పది సంవత్సరాల కంటే తక్కువ కాలానికి జైలు శిక్ష విధించవచ్చు.

11. అప్పీలుదారుల తరపున హాజరైన న్యాయవాది, అప్పీలుదారులు వివాహితులని మరియు రక్షణ వహించడానికి ఆధారపడిన వారు ఉన్నారని సమర్పించారు. అతను ప్రత్యామ్నాయంగా శిక్ష వ్యవధిని తగ్గించాలని అభ్యర్థించాడు.అయితే శిక్షను తగ్గించే పరిస్థితులు లేవు.

12. తదనుగుణంగా, క్రిమినల్ అప్పీల్ను కొట్టివేయడమైనది. విచారణ న్యాయస్థానం అప్పీలుదారుల హాజరుపొంది మరియు సెక్షన్ 428 Cr.P.C కింద రిమాండ్ వ్యవధి ఏదైనా ఉంటే, దానిని మినహించిన తరువాత, శిక్షలో మిగిలిన భాగాన్ని అనుభవించడానికి వారిని జైలుకు పంపించాలని ఆదేశించడమైనది. పర్యవసానంగా, ఇతరత్రా దరఖాస్తులు ఏవైనా పెండింగ్లో ఉంటే, అవి ముగించివేయబడినాయి.

______________

కె.సురేందర్, న్యాయమూర్తి

తేదీ : 11.07.2023.